# మీ ఆశీర్వాదమే కొండంత బలం



సదగోడులో ప్రజలకు నమూనా బ్యాలెట్ చూపిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

- అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం
- అచ్చంపేట ప్రగతిచూసి ఆదరించండి
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

ఉప్పునుంతల, నవంబర్ 20 : తొమ్మిదేండ్లలో అచ్చంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందని, ప్రజల ఆశ్వీరాదంతోనే నాకు కొండంత బలమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. నియోజకవర్గంలోనే చేసిన అభివృద్ధి మీ కండ్ల ముందే కనిపిస్తుందని మరో సారి ఆదరిస్తే మరింత ప్రగతి కొనగిస్తామని చెప్పారు. సోమవారం మండలంలోని దేవదారికుంటతండా, గుట్టమీదితండా, రంగంపేట, గట్టుకాడిపల్లి, కంసానిపల్లి, తిర్మలాపూర్, సదగోడు, మొల్గర, పెద్దాపూర్, లక్మాపూర్, మామిళ్లపల్లి తదితర గ్రామాల్లో విప్ గువ్వల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కోలాటాలతో ఘనంగా స్వాగతం పలుకగా గ్రామస్తులు పూలవర్షం కురిపిస్తూ ఊరేగించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశ్వీరాదంతో ముచ్చటగా మూడోసారి విజయ ఢంకా మోగించడం తథ్యమన్నారు. రాజకీయాలలో ఉండి ప్రజాసేవ చేసే నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీ కారుగుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ హయాంలో ఏ మాత్రం అభివృద్ధి జరగలేదని, కరెంటు కోసం రైతులు వ్యవసాయ పొలాల వద్ద కాపలా కాచేవారని, మళ్లీ పొరపాటు చేస్తే రైతులకు కరెంటు కష్టాలు తప్పవన్నారు. సాగునీటి ప్రాజెక్టులతో ఉప్పునుంతల మండలం సస్యశ్యామలమైందన్నారు. ఉప్పునుంతలలో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా 30 పడకల దవాఖానను నిర్మించి మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి మరోసారి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించి అచ్చంపేట గడ్డ గులాబీ జెండా అడ్డగా మార్చాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అంతకుముందు తండాలలో గిరిజన మహిళలతో కలిసి ఆడిపాడి అందరినీ ఉత్సాహపర్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అధ్యక్షుడు రవీందర్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ భూపాల్‌రావు, పాలశీతలీకరణ కేంద్రం చైర్మన్ గోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ యువనాయకుడు శ్రీకాంత్ భీమా, సర్పంచులు పర్వతాలు,శిరిష, రమేశ్‌రెడ్డి, నాయకులు సుమన్‌రెడ్డి, సతీశ్‌రెడ్డి, శ్రీశైలం, అశోక్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్రీహరి, వసూరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు

ఉప్పునుంతల మండలంలోని సదగోడులో సోమవారం కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన 20మంది కార్యకర్తలు ఆ పార్టీలకు రాజీనామా చేసి ప్రభుత్వవిప్ గువ్వల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు.

## అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్శితులై..

- జడ్చర్ల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

ఊర్కొండ, నవంబర్ 20 : సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు మెచ్చి వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారని జడ్చర్ల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రేవల్లికి చెందిన 30 మంది కాంగ్రెస్, బీఎస్పీ కార్యకర్తలు జడ్చర్లలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సామాన్య ప్రజలకు సైతం అందుతున్నాయని అందుకే ప్రజల్లో రోజురోజుకు బీఆర్ఎస్‌పై నమ్మకం పెరుగుతుందన్నారు. మరోసారి సీఎం కేసీఆర్ ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదే విధంగా ఊర్కొండలోని వివిధ గ్రామాలకు చెందిన యువకులు జనార్దన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తా..

- కాంగ్రెస్ కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మరు
- త్వరలో ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తాం
- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి



కూరగాయలు అమ్మే మహిళ ను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

తెలకపల్లి, నవంబర్ 20 : నాగర్‌కర్నూల్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నానని, పనిచేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే మర్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మర్రి మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీలను దాదాపు నెరవేర్చామని, ఈ ప్రాంతాన్ని ఇంకా అభివృద్ధి చేయడానికి అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు. త్వరలో జిల్లా కేంద్రంలో ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేసి ఈ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తెస్తానన్నారు. ఐటీ హబ్‌ను ఏర్పాటు చేయిస్తానని, ఇందుకు సీఎం కేసీఆర్ కూడా హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఈ ప్రాంతపు యువతకు ఉపాధి కల్పన జరిగేలా కృషి చేస్తానన్నారు. ఈ ప్రాంతం గత సమైక్య పాలనలో నిత్యం కరువు, కాటకాలతో, వలసలతో, పేదరికంతో అల్లాడిందని తెలియజేశారు. కానీ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎంజీకేఎల్ఐ ద్వారా కృష్ణా జలాలను అందించి బీడు భూముల్లో పారించి రైతులు రెండు పంటలు పండించుకునే పరిస్థితికి తీసుకువచ్చామని గుర్తు చేశారు. త్వరలో వట్టెం రిజర్వాయర్ ద్వారా సాగునీరందించి నాగర్‌కర్నూల్ నియోజకవర్గాన్ని మరో కొనసీమను చేస్తామని ప్రకటించారు. మరోసారి తనను ఆశీర్వదిస్తే గెలిచిన తర్వాత ఈ నియోజకవర్గ అభివృద్ధికి త్రికరణ శుద్ధిగా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మరని తెలిపారు. ధర్మం తన వైపు ఉంటుందని, రేపు జరిగే ఎన్నికల్లో ధర్మమే విజయం సాధిస్తుందన్నారు. అనంతరం అనేక మంది వైశ్యలు బీఆర్ఎస్‌లో చేరగా గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇదిలా ఉంగా ఎమ్మెల్యే మర్రి సతిమణి మర్రి జమున సైతం తెలకపల్లిలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇంకా మండలంలోని గోలగుండం, లక్నారం గ్రామాల్లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బైకని శ్రీనివాస్‌యాదవ్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ హన్మంతరావు, ఎంపీపీ మధు, మండల పార్టీ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, రైతుబంధు మండలాధ్యక్షుడు మాధవరెడ్డి, ఎంపీటీసీలు లక్ష్మమ్మ, రమేశ్, విజయలక్ష్మి, మాజీ ఎంపీపీ నర్సింహ, ఉపసర్పంచ్ కృష్ణ, పట్టణాధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు లక్ష్మారెడ్డి, రాములు, శ్రీజ, శ్యామ్, బీఆర్ఎస్ నేతలు ఉన్నారు.



సింగోటం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న బీరం హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు

## బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలి

- ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- కొల్లాపూర్‌లో కాంగ్రెస్‌కు భారీ షాక్
- యూత్ కాంగ్రెస్ నేతలతో సహా 100 మంది, బీఎస్పీ నుంచి 30 మంది చేరిక

కొల్లాపూర్, నవంబర్ 20 : తెలంగాణను అభివృద్ధి, సంక్షమంలో ముందువరసలో నిలిపి, దేశానికే ఆదర్శంగా నిలిపిన బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్‌ను ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని కొల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు.కొల్లాపూర్‌లో తాను చేసిన అభివృద్ధి మీ కండ్ల ముందు ఉందని, అభివృద్ధిని చూసి మరోమారు కారుగుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి గెలుపు కోసం కొల్లాపూర్ మండలంలోని 100మంది యూత్ కాంగ్రెస్ నాయకులు, 30 మంది బీఎస్పీ కార్యకర్తలు సంపూర్ణ మద్దతూ తెలుపుతూ సోమవారం ఆ పార్టీలకు రాజీనామా చేసి సోమవారం బీరం సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకొన్నారు. యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి బాలకృష్ణ, తాలూకా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు గుర్రపు రవీందర్, రమేశ్, కొల్లాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాటం మౌలాలి, రామాపురం, కుడికిళ్ల గ్రామ యూత్ అధ్యక్షుడు లింగం, కార్తీక్‌తోపాటు చింతలపల్లిలో కాంగ్రెస్‌కు చెందిన 20 మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. అదేవిధంగా కుడికిళ్ల, ముక్కిడిగుండం, సోమశిల గ్రామాలకు చెందిన 100 యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, బీఎస్పీకి చెందిన నాయకులు విష్ణు, శేఖర్ ఆధ్వర్యంలో మరో 30మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి బీరం గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బీరం హర్షవర్ధన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని పేర్కొన్నారు. అనంతరం వారంతా పట్టణంలో గులాబీ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించి బీఆర్ఎస్‌ను గెలిపించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కాటం జంబులయ్య, హరికృష్ణ, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, పార్టీ నాయకులు మురళీధర్‌రెడ్డి తదితరులున్నారు.

## బీరం గెలవాలని పాదయాత్ర

- మంత్రాలమ్మ ఆలయం నుంచి సింగోటం లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు



ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి గెలుపునకు పాదయాత్ర చేస్తున్న కోడేరు బీఆర్ఎస్ నాయకులు

కోడేరు, నవంబర్ 20 : కొల్లాపూర్ అసెంబ్లీ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి గెలుపు కోసం కోడేరు మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దుల శేఖర్‌యాదవ్, ఆర్‌కే సహాయనిధి సంస్థ అధ్యక్షుడు కొమిరె రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు 100 మందితో పాదయాత్ర నిర్వహించారు. మండలంలోని జనుంపల్లి గ్రామ శివారులో వెలిసిన గంగ మంత్రాలమ్మ ఆలయం నుంచి కొల్లాపూర్ మండల సింగోటం శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు 15 కిలో మీటర్లు పాదయాత్రను చేపట్టారు. మొదట జనుంపల్లి మంత్రాలమ్మ ఆలయంలో హర్షన్న గెలుపుకోసం అమ్మవారి ఆశీస్సులు తీసుకొని ఉదయం 9గంటలకు పాదయాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్రకు సంఘీభావంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్, తాలూకా నాయకులు శేగిరెడ్డి పవన్‌కుమార్‌రెడ్డి స్వాగతం పలుకుతూ పాదయాత్రలో పాల్గొన్నా రు. మొదటగా మంత్రాలమ్మ ఆలయం నుంచి బయలు దేరిన పాదయాత్ర కోడేరు మండల కేంద్రానికి చేరుకొని తెలంగాణ అమర వీరుడు శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం బస్టాండ్‌లో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి కూడా పూలమాల వేసి అమరవీరుల స్తూపం వద్ద అమరులకు నివాళులర్పించారు. అక్కడి నుంచి సింగోటం శ్రీలక్ష్మీనరసింహ్మస్వామి ఆలయానికి వెళ్లారు. మధ్యాహ్నం 2గంటలకు ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఆలయం వద్దకు చేసుకొని ఆలయంలో పాదయాత్ర నిర్వహించిన నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారిని అభినందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్, పవన్‌కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్ష కార్యదర్శులు శ్రీశైలం, వెంకటస్వామి, నాయకులు ఆదిసోమనాథ్, బొట్టు వెంకటస్వామి, మేస్త్రీ శ్రీను, దర్గయ్య, మిద్దె రాజు లాలు, వఫీ, చంద్రశేఖర్‌రెడ్డి, వట్టెల లక్ష్మణ్, ధర్మయ్య, బొదయ్య, బిచ్చయ్య, జగపతిబాబు తదితరులు పాల్గొన్నారు.